నిధులు దుర్వినియోగంపై దర్యాప్తు చెయ్యకపోతే మంత్రి దృష్టికి తీసుకెళ్తాం

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని జర్రెల పంచాయతీలో 14వ ఆర్థిక సంఘం 3,60,000 రూపాయల నిధులను కార్యదర్శి, సర్పంచ్ కలసి దుర్వినియోగం చేశారని జర్రెల పంచాయితీ గ్రామ వార్డు సభ్యులు,జనసేన మండల ప్రధాన కార్యదర్శి పోత్తూరు విష్ణుమూర్తి ఆరోపించారు. డ్రైనేజీ పనులు చేపట్టకుండా బిల్లులు మార్చారని, రెండు రచ్చబండ నిర్మాణ వ్యయం 5.200000 రూపాయలతో నాణ్యత ప్రమాణం పాటించకుండా నిర్మాణం చేపట్టి రెండు నెలలకే కూలిపోవడం జరిగిందన్నారు. జల జీవన్ మిషన్ పనులు చేయకుండానే బిల్లులు మార్చారన్నారు. ఈఅభియోగాలపై స్పందనలో ఫిర్యాదు చేయగా తూతూ మంత్రంగా డిడిఓ వచ్చి విచారణ చేపట్టడం సరైనది కాదని వార్డు సభ్యులు పేర్కొన్నారు. జర్రెల పంచాయతీలో పనుల జరగకుండానే జరిగినట్లు తీర్మానాలు చేసి చూపించి నిధుల స్వాహా చేశారనీ జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు దీని పై సమగ్ర దర్యాప్తు జరిపి నిగ్గు తేల్చాలని గ్రామ వార్డు డిమాండ్ చేశారు. ఈ అభియోగంపై త్వరలోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను అరకు పాడేరు ఇంచార్జ్ డాక్టర్ వంపూరి గంగులయ్య అధ్యక్షతన కలుస్తున్నట్లు చెప్పారు. గిరిజన గ్రామాలు అభివృద్ధి కాకపోవడానికి ఇవే నిదర్శనం అని తెలియపరిచేందుకు 12 మంది వార్డు సభ్యులు తరలివెళ్ళనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సభ్యులు భగవాన్, చిన్నతల్లి, కుమారి, విజయలక్ష్మి, కొండబాబు, వెంకటరావు, సలోమి, నూకలమ్మ, గంగూబై, సుబ్బారావు, ఆనందరావు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

మోడల్ ప్రవర్తనా నియమావళి నవంబర్ 4 నుంచి అమలు

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : తూర్పు-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి ఉప ఎన్నికల సందర్భంగా మోడల్ ప్రవర్తనా నియమావళి రంపచోడవరం, చింతూరు డివిజన్లకి నవంబర్ నాలుగు నుంచి అమలులో వుంది అని జిల్లా కలెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపేరు. మండల స్థాయి బృందాలను ఎంసీసీ బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ సమావేశాల వీడియో కవరేజీ కోసం సందర్శనలను రికార్డ్ చేయడానికి ప్రత్యేక వీడియో బృందాలను పర్యవేక్షించడానికి నియమించబడ్డారని తెలిపారు. మంత్రులు ఇతర ముఖ్యమైన రాజకీయ కార్యదర్శులు, అదేరోజు సాయంత్రం వీడియో రికార్డింగ్‌ని చూసి, ఏదైనా ఉల్లంఘన జరిగితే ఉన్నత ఆర్వో/ఏఆర్వో ఇతర సంబంధిత అధికారులకు నివేదించాలని తెలిపారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

విశాలాంధ్ర- రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం వాతంగి గ్రామానికి చెందిన గుర్రపల్లి సరస్వతి దీపావళి రోజు చీరకు నిప్పు అంటుకొని తీవ్రంగా గాయపడింది, ఆమెను కాకినాడ జిజి హెచ్‌కి తరలించి వైద్యం అందిస్తుండగా మంగళవారం రాత్రి మృతిచెందినట్లుయూ జడ్డంగి ఎస్ఐ చిన్నబాబు తెలిపారు. శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కుటుంబానికి అప్పగించినట్లు తెలిపారు.

మండల తహసిల్దార్ విధులకు లాంగ్ లీవ్

ప్రజల కష్టాలు సమస్యలు ఎలా తీరుస్తారు

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండలంలో ఉన్నటువంటి తహసిల్దార్ ప్రజలకు అందుబాటులో లేరని జి.మాడుగుల మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శిలకే రామకృష్ణ అన్నారు. ప్రతి మంగళవారం జి. మాడుగుల మండల ప్రజలకు ఒక గ్రీవెన్స్ ఉండేలా తహసిల్దార్ అందుబాటులో ఉండేలా కలక్టర్ చొరవ చూపాలి. చాలా మంది ప్రజలు క్యాస్ట్ ఇన్కమ్ ఇతర సర్టిఫికెట్లపై తహసిల్దార్ చుట్టూ తిరుగుతూ ఖాళీ చేతులతో వెళ్లిపోతున్నారు. కొంతమంది పర్మినెంట్ తహసిల్దార్ ఉన్నారా లేదా అనేది తెలియటం లేదు. పూర్తిస్థాయిలో ప్రజలకు అందు బాటులో ఉండేలా కలెక్టర్ చూడలని మండల ప్రజలు ఉండేలా చేయాలని కూటమి నాయకులు డిమాండ్ చేస్తున్నాము. తాసిల్దార్ సీటు ఎప్పుడు ఖాళీగానే ఉంటుంది. పాడేరు ఐటీడీఏలో మీ కోసం ప్రోగ్రాంలో ఉన్నటువంటి సమస్యలు జి మాడుగుల తహసిల్దార్ అందుబాటులో లేనందున సమస్యలు పరిష్కారం అవ్వటం లేదు ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

రోగులకు సత్వరమే వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-రంపచోడవరం: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం రంపచోడవరం మండలంలోని వాడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, నిమ్మలపాలెం చెరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, బోలగొండ గ్రామ సచివాలయ కార్యాలయాన్ని ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వాడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది ప్రతిరోజు వచ్చే అవుట్ పేషెంట్లు తదితర అంశాలపై ఆరా తీశారు. ఎంతమంది వచ్చుచున్నది, ఈ పీహెచ్సీ పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది ఆయన ఆరా తీశారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలకు ఎప్పటికప్పుడు రక్తహీనత లేకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని అదేవిధంగా వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు నిబంధన ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు. అనంతరం నిమ్మలపాలెం చెరువు ప్రాథమిక ప్రాజెక్ట్ అధికారి పరిశీలించి ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది, ఎంతమంది విద్యార్థులు ఉన్నది ఆయన ఆరా తీశారు. ప్రభుత్వం నిబంధన ప్రకారం మధ్యాహ్న భోజన పథకం పక్కాగా అమలు చేయాలని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని ఆయన అన్నారు. అదేవిధంగా బోలగొండ గ్రామ సచివాలయాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. సచివాలయానికి ఉదయం సకాలంలో హాజరుకావాలని అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆయన అన్నారు.

మంచినీటి బోర్లకు ట్యాంక్ నిర్మాణ స్థల పరిశీలన

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని రింతాడ పంచాయతీ దుచ్చరపాలెం (గరువువీధి),ఏబులం (నూకాలమ్మ వీధి) గ్రామాలలో మంచినీటి సమస్య ఏర్పడిందని జనరల్ బాడీ సమావేశంలో వార్డు సభ్యులు తెలియజేయడంతో పంచాయతీ నిధుల ద్వారా బోర్లు మంచినీటి ట్యాంక్ నిర్మాణం ఏర్పాటు చేసేందుకు స్థలం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రింతాడ పంచాయతీ కార్యదర్శి అరుణ్, సూపర్ బొబ్బిలి వెంకట్రావు వార్డ్ మెంబర్ సాగిన జోగి పడాల్, కంకిపాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాఫీ కార్మికులను నిలువునా వంచించిన ఏ.పీ.ఎఫ్.డి.సి

విశాఖ ఏ.పీ.ఎఫ్.డి.సి కాఫీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సత్యంజనేయ

విశాలాంధ్ర-పాడేరు : కాఫీ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగేటటువంటి ఒప్పందాలను ఏ.పీ.ఎఫ్.డి.సి చేసిందని ఏఐటీయూసీ నాయకులు సత్యంజనేయ అన్నారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక మిత్రులతో మాట్లాడుతూ కాఫీ కార్మికులను నిలువునా వంచించిన యాజమాన్యమని కనీస వేతనం కంటే ఒప్పంద వేతనం తక్కువ చెస్తే చట్ట విరుద్ధమని తక్షణమే ఆ ఒప్పందం రద్దు చేయాలని ఆయన డిమాండు చేశారు.కాఫీ కార్మికుల వేతనాలు పెంపు కోసం సి. ఐ. టీ.యు.తో కాఫీ బోర్డు అధికారులు చేసుకున్న ఒప్పందం రద్దు చేయాలని, ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం కంటే తక్కువ జీతానికి ఒప్పందం చేయడం చట్టరీత్య నేరమని ఏ.పి.ఎఫ్.డి.సి.కాఫీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షుడు కె సత్యాంజనేయ చేశారు.ఈ ఒప్పంద విషయాలపై లేబర్ కమిషనర్‌కు పిర్యాదు చెసి ఏపి ఎఫ్ డీ సి అధికారులకు నోటీసు పంపడం జరిగిందని అన్నారు. నవంబర్ 4వ తేదీన ఏ.పి.ఎఫ్.డీ.సి అధికారిని జ్యోతీ సమక్షంలో కార్మికులతో జరిగిన ఒప్పందం మోసపురితమైనది, కార్మికులకు నిలువునా అన్యాయం జరిగిందని అన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతన జీ.ఓ. ప్రకారం నేడు కాఫీ కార్మికులకు చెల్లించాల్సి రోజువారీ వేతనం 342 రూపాయిల 42 పైసలు కాగా బోర్డు అధికారులు కనీస వేతనం కంటే 22 రూపాయిలకు తక్కువగా 321 రూపాయలకే ఒప్పందం చేయడం కనీస వేతన చట్టం 1948 కి 2007 లో ఇచ్చిన మినిమం వేజ్ జీ.ఓ. ప్రకారం చెల్లుబాటు కాదన్నారు. ఈ ఒప్పందం రద్దు చేసి కనీసం ప్రభుత్వం నిర్ణయించిన వేతనం రూ.342.46 పై. అయినా చెల్లించేలా కాఫీ బోర్డు అధికారులను ఆదేశించాలని లేబర్ కమిషనర్ కు ఉత్తరం రాశామని తెలిపారు.పీసు రేటు కూడా 8 రూపాయిలు ప్రభుత్వ రేటు ఉండగా 2 రూపాయిలు తగ్గించి 6 రూపాయలకే చేయడంలో సి.ఐ.టి.యు. కార్మిక ద్రోహానికి ఒడిగట్టి యాజమాన్యానికి దాసోహం అయిందని విమర్శించారు. ముందు జీ.ఓ.అమలుకు వత్తిడి తెచ్చి అనంతరం ఉమ్మడి కార్యాచరణతో వేతన పెంపుకు ఏ.ఐ.టి.యు.సి. కట్టుబడి ఉందని తెలిపారు. తక్షణమే చీకటి ఒప్పందం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ఒప్పందంలో లోపాల పై స్థానిక ఏఐటియుసి నాయకులు అమర్, జల్లి రాజబాబు, బిమలమ్మ తదితరులు కార్మికులతో చర్చిస్తామన్నారు.

ప్రజా ఫిర్యాదుల నిర్వహణ ప్రక్రియపై అవగాహన

జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె.అభిషేక్ గౌడ

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ప్రజా ఫిర్యాదుల నిర్వహణ ప్రక్రియపై అధికారులకు పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో జిల్లా అధికారులకు మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ నిర్వహణపై బుధ వారం ఒక రోజు వర్క్షాపు నిర్వహించారు. అర్జీలను ఆన్లైన్ నమోదు, ఎండార్సుమెంటు వేయడం వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.జి.ఆర్.ఎస్. వెబ్సైట్లో నమోదు చేసిన ఫిర్యాదులను మూడు దశలలో ఆడిట్ చేయడం జరుగుతుందన్నారు. వెబ్సైట్ ను ప్రతీ రోజు ఉదయం సాయంత్రం అధికారులు పరిశీలించి ఫిర్యాదు తమ శాఖకు చెందినదా లేదా అని పరిశీలించి తగిన పరిష్కారం చేయాలని చెప్పారు. అర్జీలపై సక్రమంగా ఎండార్సుమెంటు వేయాలని స్పష్టం చేసారు. ఫిర్యాదు అందిన తరువాత నిర్దేశించిన అధికారి అర్జీదారుని ఇంటికి వెళ్లి ఆయనతో ఫోటో తీసుకుని వెబ్సైట్లో నమోదు చేయాలన్నారు.

నిర్దిష్టమైన కాల పరిమితిలో ఫిర్యాదులు పరిష్కారం : సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ నిర్దిష్టమైన గుడువు లోగా ఫిర్యాదులు పరిష్కారం చేయాలని చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెడుతోంద న్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. జాప్యం చేయకుండా తగిన విధంగా ఎండార్సుమెంటు వేసి ఫిర్యాదులను పరిష్కరించా లని సూచించారు. ఆర్థిక పరమైన, ఆర్థికేతర సమస్యలు పరిష్కారం జరిగేవిధంగా ఎండార్సుమెంటు వేయాలన్నారు. అర్జీని సమగ్రంగా పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని చెప్పారు. పరిష్కారం కాకపోతే ఎందుకు పరిష్కారం కాలేదో అర్జీదారునికి తెలియ జేయాలన్నారు.

నేవీ ఉద్యోగి విద్యార్థులకు ఆట వస్తువుల వితరణ

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : మండలంలోని సాగర పంచాయతీ ఆడవవలస గిరిజన ప్రాథమిక పాఠశాల చిన్నారులకు నేవి ఉద్యోగి బురిడి అనిల్ కుమార్ ఆట వస్తువలును బుధవారం వితరణ చేశారు. ముంబైలోని ఇండియన్ నేవి ఉద్యోగిగా ఆయన పని చేస్తున్నారు. ఇటీవల సొంత గ్రామానికి చేరుకున్న ఆయన చిన్నారుల కష్టాలను తెలుసుకున్న ఆయన క్యారం బోర్డు, చెస్, క్రికెట్ కిట్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆట, పాటలతో పాటు చదువుల్లో చిన్నారులు రాణించేలా తల్లిదండ్రులు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. నేవి ఉద్యోగి ఆట వస్తువులను చిన్నారులకు వితరణ చేయడంతో తల్లిదండ్రులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.రాంప్రసాద్, యువత విద్యార్థులు గ్రామస్థులు తదితరు లు పాల్గొన్నారు.

ప్రభుత్వమే 104 డిమాండ్ల పరిష్కరించాలి

విశాలాంధ్ర-బెలగాం : తమ డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం 104 సిబ్బంది జిల్లా వైద్య శాఖ అదికారిణి డాక్టర్ కె. విజయ పార్వతి, 104 జిల్లా నోడల్ అధికారి డాక్టర్. వినోద్ కుమార్‌లను కలసి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3నెలలుగా వేతనాలు ఇవ్వలేదని కుటుంబాలను పోషించటం చాలా కష్టమౌతుందని వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వచించాలని ప్రభుత్వం నిర్వహించడం వలన కేవలం 50 వేలు రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజా ధనం వృధాకాకుండా ఉంటుందని వారు కోరారు. డిఎస్సీ ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్లకు కాంట్రాక్ట్ లో పెట్టాలని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డిఈఓలకు జీఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలని 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలని ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గాప్రసాద్, ఆనందరావు, ప్రసాదరావు, జగదీశ్, సంతోష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ వీటికి వర్తించదా...?

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక సంస్థల కోటాలో విజయనగరం పార్వతీపురంఉమ్మడి జిల్లాలో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందే. నవంబర్ ఒకటో తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. 4వ తేదీన ఎన్నికల కమిషన్ ఎమ్మెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. అయితే ఎన్నికల కోడ్ అమలు కావటంతో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు బ్యానర్లు ఫోటోలు తొలగించమని ఆదేశాలు జారీ చేసింది.ఈ ఎన్నికల కోడ్ పట్టణ ప్రధాన రహదారిలోనే అమలులో ఉంటుందా... పట్టణంలోని ఇతర రహదారులలో ఉండదా అని పలువురు స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో మున్సిపల్ అధికారులు పట్టణ ప్రధాన రహదారిలోని ఫ్లెక్సీలు బ్యానర్లను తొలగించారే తప్ప ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చి నాలుగు రోజులు గడుస్తున్నప్పటికీ రద్దీగా ఉన్న మున్సిపల్ పరిధిలోని ఇతర ప్రాంతాలలోని రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగించకుండా తెలుగు తమ్ముల్ల పట్ల వారి అభిమానాన్ని చాటుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

బడిదేవరకొండ తవ్వకాలకు ఇచ్చిన అడ్డగోలు అనుమతులు రద్దు చేయాలి

బడిదేవర కొండ రక్షణ కమిటీ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మండలంలోని బడి దేవర కొండ తవ్వాకాలకు ఇచ్చిన అడ్డగోలు అనుమతులను తక్షణమే రద్దు చేయాలని కొండ రక్షణ కమిటీ నేతలు డిమాండ్ చేసారు. ఈ మేరకు పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి పాదయాత్ర మొదలు పెట్టారు. వెంకంపేట కూడలి వద్దకు వచ్చిన పార్వతీపురం రూరల్ సిఐ, ఎస్ఐలు ఎన్నికల కోడ్ ఉందని అనుమతి లేకుండా యాత్ర చేయకండని తెలపగా తమది రాజకీయ యాత్ర కాదని కొండ రక్షణ యాత్ర అని, తవ్వకాలు జరిగితే వ్యవసాయం, పర్యావరణం దెబ్బదింటుందని స్పష్టం చేసారు. ఒకటి, రెండు రోజుల్లో అనుమతి ఇస్తామని అప్పుడు యాత్ర చేసుకోండి అని పోలీసులు తెలపగా యాత్ర తాత్కాలికంగా ఆపడం జరిగింది. తదుపరి తమ పోరాటం కొనసాగుతుందని నేతలు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో కొండ పరిరక్షణ నేతలు ఎం. కృష్ణమూర్తి, కూరంగి మన్మధరావు, ఆర్వీఎస్ కుమార్, పి. రంజిత్ కుమార్, ఎం. భాస్కరావు (భాష) బి. నర్సింగరావు, పి. సంగం, బంటు దాసు, ఆర్. శ్రీదేవి, విశ్వేశ్వరావు, ఉమా, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి : ఎస్ఐ రాజేష్

విశాలాంధ్ర-సీతానగరం : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని ఎస్సై రాజేష్ తెలిపారు. బుధవారం మండలంలోని చినబోగిలి రాష్ట్రీయ రహదారిపై వాహనాలు చెకింగ్ చేస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహనదారులు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనదారులు అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండి వాహనాలు నడపాలన్నారు. ఇటీవల కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత డ్రగ్స్ వైపు వెళ్ళవద్దని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇదిలా ఉండగా సీతానగరం బ్రిడ్జి వద్ద గుంతలను, సీతానగరం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో గుంతలను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కప్పడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐలు శ్రీనివాసరావు,లక్ష్మణరావులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో గిరిజన విద్యార్థులు మృతి

పెరుగుతున్న గిరిజన విద్యార్థుల మరణాలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం/ జియ్యమ్మవలస : ఎన్నో ఆశయాలతో పాఠశాలకు వెళ్లిన గిరిజన విద్యార్థి బుధ వారం ఉదయం పాఠశాలలో మృతి చెందిన సంఘటన పార్వతీపురం మన్యం జిల్లాలోని గిరిజన ప్రాంతంలో చోటు చేసుకుంది. మన్యం జిల్లాలోని జియ్యమ్మ వలసమండలంలోని రావాడ రామభద్రపురంలో గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల ఏడవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి నిమ్మక జీవన్ కుమార్(12) బుధవారం ఆకస్మికంగా మృతిచెందారు. వివరాలు పరిశీలించగా బుధవారం వేకువ జామున తలనొప్పిని సహచరవిద్యార్థులతో చెప్పిన వెంటనే విషయం తెలుసుకున్న డిప్యూటీ వార్డెన్ ఎల్.గణపతిరావు ఆఫీస్ సబార్డినేట్ వెంకటేష్, వంటమనిషిరాజుల సహాయంతో దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడికి చేరగానే చనిపోయినట్లు వార్డెన్ తెలియచేయగా, ఆసుపత్రికి చేరేసరికి విద్యార్థిని పరీక్షించుగా మృతి చెంది ఉన్నట్లు వైద్యాధికారి సిహెచ్ శంకరరావు తెలిపారు. వైద్య పరీక్షలు చేయగా అప్పటికే మృతి చెందినట్లు ఆయన ధ్రువీకరించారు. విద్యార్థి స్వగ్రామం గుమ్మలక్ష్మీపురం మండలం వనకాబడి పంచాయతీ వండడి గ్రామం. విద్యార్థి మృతి సమాచారాన్ని వెంటనే విద్యార్థి తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు ఎన్.తిరుపతి తెలియజేశారు అయితే అకస్మాత్తుగా తలనొప్పి రావడం ఆసుపత్రిలో చేర్చేలోపు మృతి చెందడం చూసిన సహచర పాఠశాల బోధన, బాధ నేతర సిబ్బంది, విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. ఇటీవల కాలంలో పార్వతీపురం మన్యం జిల్లాలో ఆశ్రమ పాఠశాలలో మరణాలు దాదాపు ఏడు వరకు ఈ ఏడాది జరగడం గమనార్హం. చదువు కోసం ఆశ్రమ పాఠశాలలకు విచ్చేసి విగత జీవులుగా వెళ్లడం తల్లిదండ్రులను శోకసముద్రంలో ముంచుతుంది. పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఆశ్రమం పాఠశాలలో చేరుస్తున్న తల్లిదండ్రులు అనారోగ్య కారణాలతో మరణాలు చెందడం చేరుకోలేకపోతున్నారు. ఆశ్రమ పాఠశాలలో వైద్య సిబ్బంది నియామకం చేస్తామని చేస్తున్న ప్రకటనలు కూడా కార్యరూపం దాల్చడం లేదని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం గిరిజన విద్యార్థులు చదివే ఆశ్రమ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి వారిని కాపాడాలని, విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించి వారిలో ఆరోగ్యాన్ని కాపాడాలని గిరిజన సంఘాలు వామపక్ష సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. గిరిజన విద్యార్థుల మరణాలను ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రభుత్వమే భాధ్యత వహించాలి : మన్యం జిల్లాలో జరుగుతున్న గిరిజన విద్యార్థుల మరణాలకు రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన మంత్రి భాధ్యత వహించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి కోరంగి మన్మధరావులు డిమాండ్ చేసారు. బుధవారం వారు మాట్లాడుతూ ఈవిద్యాసంవత్సరం ప్రారంభంనుంచి ఇప్పటికి వరకు ఏడుగురు విద్యార్థులు మృతిచెందారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ మంత్రి విద్యార్థుల మరణాల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోలేద న్నారు. మొన్న కురుపాం, నిన్న రావాడ రామభద్రపురం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఒకవిద్యార్థిమృతి చెందడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసారు.

మృతిచెందిన గిరిజన విద్యార్థుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దీంతోపాటు ఆశ్రమ పాఠశాలలో మెరుగైన వైద్య సదుపాయాలు కూడా కల్పించే దిశగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి ప్రకటించిన విధంగా వెంటనే వైద్య సిబ్బంది నియామకం కూడా చేపట్టాలన్నారు.

కురుపాం : మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న నిమ్మక నితిన్(9) అనే విద్యార్థి అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జ్వరంతో బాధపడుతున్న నితిన్‌ను కుటుంబ సభ్యులు గతనెల 22న కురుపాం సీహెచ్సీ తీసుకెళ్లారు. అక్కడ చికిత్స అనంతరం పార్వతీపురం తరలించారు. అక్కడ చిక్సిత చేయగా జర్వం తగ్గడంతో తిరిగి ఇంటికి తీసుకొచ్చారు. దసరా సెలవులకు ఇంటికి వెళ్లిన నితిన్ హాస్టల్‌కి రాకపోవడంతో రెండురోజుల క్రిందట హాస్టల్ సిబ్బంది కురుపాం మండలం గుజ్జలగండ గ్రామంలో ఉన్న నితిన్ ఇంటికి వెళ్లగా విద్యార్థి మరల తీవ్రమైన జ్వరంతో బాధపడటంతో వెంటనే కుటుంబ సభ్యులతో కలిసి వార్డెన్ సూర్యనారాయణ సమీపంలో ఉన్న దుడ్డుఖల్లు పీహెచ్సీ తీసుకెళ్లారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయగా పరిస్థితి విషమించడంతో విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించండి : కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం : స్థానిక సంస్థల శాసనమండలి సభ్యుల ఎన్నికలకు ఈనెల 28న పోలింగ్ జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు.జిల్లాలో ఈఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని వివిధ రాజకీయపక్షాల ప్రతినిధులను కలెక్టర్ కోరారు. బుధవారం ఉదయం ఎన్నికలపై రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలెక్టర్ ఆయన ఛాంబరులో సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఎన్నికలు పాత జిల్లాల ప్రాతిపదికన నిర్వహిస్తున్నందున విజయనగరంతో పాటు ఈ జిల్లాలో కూడా జరగనున్నట్లు చెప్పారు. పాలకొండ మినహా పార్వతీపురం,కురుపాం, సాలూరు నియోజక వర్గాల ఓటర్లు ఇందులోకి వస్తారన్నారు. జిల్లాలో 325 మంది ఓటర్లు ఉండగా, పురుషులు 132, స్త్రీలు 193 మంది ఉన్నట్లు చెప్పారు. ఈ నెల 1వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, 4వ తేదీన నోటిఫికేషన్ జారీ అయిందన్నారు. అప్పటి నుంచి 11వ తేదీ వరకునామినేషన్లు దాఖలు చేసుకోవచ్చని,12న నామినేషన్ల పరిశీలన, 14న ఉప సంహరణ ఉంటుందని అన్నారు. పోలింగ్ 28న, డిసెంబర్ 1న ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉంటుందని, 2తో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. అప్పటివరకు ఎన్నికలు కోడ్ అమల్లో ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పార్వతీపురం సబ్ కలెక్టరు కార్యాలయం పోలింగ్ స్టేషనుగా జిల్లాలో గుర్తించడం జరిగిందని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల అమలు కోడ్ అమలు బాధ్యతను ఎస్పీ, ఆర్డిఓలు, జెడ్పీ సీఈఓ, పంచాయతి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, అందరు ఎంపీడీఓ లను నియమించినట్లు చెప్పారు. సభల్లో లౌడ్ స్పీకర్లు ఏర్పాటుకు ముందస్తు అనుమతి తప్పనిసరని, అభ్యర్థులు చేసే ప్రతి ఖర్చును లెక్కించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ అసుతోశ్ శ్రీవాస్తవ, వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్సు ద్వారా అత్యవసర సేవలను అందిస్తున్నాం

108 సేవల జిల్లా మేనేజర్ మన్మధనాయుడు

విశాలాంధ్ర-బెలగాం : సీతానగరం మండల పరిధిలో ఎపి39 టీల్ 8797 నెంబరుగల అంబులెన్స్‌తో అత్యవసర సేవలను అందిస్తున్నట్లు 108 సేవల జిల్లా మేనేజర్ ఎస్. మన్మధనాయుడు బుధవారం ఒక ప్రకటన జారీచేశారు. సీతానగరం మండలంలో అంబులెన్స్ ద్వారా అత్యవసర సేవలు అందిస్తూ, సేవల అనంతరం సీతానగరం ఎంపీడిఓ కార్యాలయంలో పార్కింగ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ వాహనం ద్వారా నవంబర్ 3వ తేదీన ఒక్కరోజే మూడు అత్యవసర కేసులకు హాజరు కావడంతో వాహనం 475 కి.మీ ప్రయాణించినట్లు ఆయన తెలిపారు.

సీలేరు కాంప్లెక్స్ ఎస్ఈగా చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతలు

విశాలాంధ్ర-సీలేరు : సీలేరు కాంప్లెక్స్ ఏపీ జెన్‌కో ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ ఇంజనీర్(ఎస్ఈ సివిల్)గా చంద్రశేఖర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఈగా పని చేసిన రామభద్రరాజుకు పోలవరం ప్రాజెక్టు ఎస్ఈగా నియమిస్తూ జెన్‌కో ఉన్నతాధికారులు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో సీలేరు కాంప్లెక్స్ ఛీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు నుంచి ఎస్ఈ రామభద్రరాజుకు రిలీవింగ్ ఆర్డర్స్ వెలువడంతో ఈ మేరకు ఆయన సీలేరు పంప్డ్ స్టోరేజీ ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డికి సీలేరు కాంప్లెక్స్ ఇన్‌చార్జ్ ఎస్ఈ బాధ్యతలను అప్పగించడంతో ఆయన మంగళవారం నుంచి బాధ్యతలు స్వీకరించారు.

విద్యారంగ సమస్యలకై రోడ్డెక్కిన విద్యార్థులు

- పార్వతీపురం కలక్టరేట్ వద్ద ఉద్రిక్తత
- స్వల్ప గాయాలతో అస్వస్థతకు గురైన విద్యార్థులు
- విద్యార్థి నాయకులు అరెస్టు, విడుదల
- జాయింట్ కలెక్టర్ హామీతో విరమించిన ధర్నా

విశాలాంధ్ర-బెలగాం : విద్యారంగ సమస్యల పరిష్కరం కొరకు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి కలెక్టరేట్ వరకు పెద్దఎత్తున విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో ఈ ర్యాలీ, ధర్నాకు అనుమతులు లేవని పోలీసులు కలెక్టరేట్ వద్ద విద్యార్థులను అడ్డుకున్నారు. కొన్ని రోజులపాటు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేపట్టామని, ఎన్నికల కోడ్ రాకమునుపే పోలీసులు అనుమతి ఇచ్చారని, తీరా కోడ్ వచ్చిన తరువాత అనుమతులు లేవని చెప్పడం అన్యాయమని, కార్యక్రమం చేపట్టి తీరుతామని ఎస్ఎఫ్ఐ నాయకులు తేల్చి చెప్పడంతో ఉద్రిక్తత నెలకొంది. కొంత సేపటి వరకు పోలీసులతో విద్యార్థులకు వాగ్వాదం జరిగింది. పోలీసులకు విద్యార్థులకు జరిగిన తోపులాటలో కొంతమంది విద్యార్థులకు స్వల్ప గాయాలు కాగా మరి కొంతమంది అస్వస్థతకు గురయ్యారు. ఐదుగురు మాత్రమే వినతిపత్రం ఇవ్వటానికి లోపలికి అనుమతించేదని పోలీసులు నాయకులకు చెప్పగా, ఆవిధంగా కుదరదని కచ్చితంగా అధికారులు బయటికి వచ్చి తీరాలని విద్యార్థులు నాయకులు పట్టుపద్దారు. ఈ పరిస్థితిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ రోడ్డుపై బైఠాయించిన విద్యార్థుల వద్దకు వచ్చి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రెండు వారాలలో స్థానిక సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నాయకులు విద్యార్థులతో మాట్లాడి కార్యక్రమాన్ని విరమించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు కె.రాజు, డి.పండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థుల పట్ల చాలా కర్కశంగా వ్యవహరిస్తుందని, గత ప్రభుత్వం కంటే మెరుగైన పాలనను అందిస్తామన్న టిడిపి కూటమి ప్రభుత్వ కల్తీ లద్దు, మద్యం, ఇసుక మాఫియా చుట్టూ మాత్రమే రాజకీయం చేపడుతుందని, విద్యార్థుల సమస్యలను పూర్తిగా పక్కదారి మళ్లించేసారని, విద్యాశాఖ మంత్రి ఇకనైనా విద్యారంగంపై దృష్టి సారించాలని సూచించారు. అమ్మ ఒడి, విద్యా దీవెన డబ్బులు బకాయి ఉండటంవల్ల ఫీజు చెల్లించకుంటే సర్టిఫికెట్లు ఇవ్వబోమని, పరీక్షలు రాయినివ్వమని యాజమాన్యం తెలపడంతో విద్యార్థులు చాలా మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని వెంటనే ఆ బకాయిలు చెల్లించాలని తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఏర్పడి 3 ఏళ్ళు అవుతున్న మెరుగైన ఉన్నత విద్యాసంస్థలు జిల్లాలో లేకపోవడం అన్యాయమని మెడికల్ కళాశాల ఊసే లేదని, మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని, జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, పార్వతీపురం, పాలకొండ కేంద్రాలలో పిజి, డైట్, నర్సింగ్ సెంటర్లు నెలకొల్పాలని, పెండింగ్లో ఉన్న రూ.3,480కోట్ల విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలను విడుదల

చేయాలని, డిగ్రీలో మేజర్, మైనర్ (హానర్స్) విధానాన్ని రద్దు చేయాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పాఠశాల్లలో ఖాళీగా ఉన్న టీచర్, ఎఎన్ఎం పోస్టులను భర్తీ చేయాలని ఖాళీగా ఉన్న సంక్షేమ హాస్టల్లో వార్డెన్లు, వర్కర్లను వెంటనే నియమించాలని, గరుగుబిల్లి, సీతంపేట మండలాలలో జూనియర్ కళాశాల, కురుపాం, బలిజిపేట కేంద్రంలో డిగ్రీ కళాశాలలు మరియు వీరఘట్టంలో గల డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలని, ఎస్సీ, బిసి పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లకు సొంత భవనాలు, గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లకు అదనపు భవనాలు నిర్మించాలని, మెస్ చార్జీలు 3000కి పెంచాలని, బకాయి మెస్ బిల్లులు విడుదల చేయాలని తల్లికి వందనం, పూర్తి ఫీజురీయింబర్స్మెంట్ అమలుపై స్పష్టత ఇవ్వాలని, సంక్షేమ హాస్టల్లో భోజనం కోసం అక్షయపాత్ర విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కె. డేవిడ్, టి. అఖిల్, సిహెచ్. సింహాచలం, సురేష్, సింహాద్రి, శివ, సంజీవ్, గౌతమ్, షణ్ముఖ్, జై, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుదాం... భావితరాలకు భరోసాగా నిలుద్దాం

జల ఉత్సవం ర్యాలీలో జడ్పిటిసి బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి : జల ఉత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నీటిని పొదుపుగా వాడడం ద్వారా భవిష్యత్తు తరాలకు పరిశుభ్రమైన త్రాగు నీటిని అందించడమే లక్ష్యంగా జల ఉత్సవం కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. స్థానిక ఈవో పి ఆర అండ్ ఆర్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జల ఉత్సవం ర్యాలీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల ఉత్సవం కార్యక్రమంలో భాగంగా నీటిని పొదుపుగా వాడటం ద్వారా భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన త్రాగునీరు అందించేందుకు దోహదపడుతుందన్నారు. పరిశుభ్రమైన త్రాగునీరు వాడటం ద్వారా ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడం ముఖ్య ఉద్దేశంగా జల ఉత్సవం కార్యక్రమాన్ని నేటి (06-11-2024) నుండి ఈనెల 20 వరకు జిల్లా స్థాయిలోనూ అదేవిధంగా మండల, గ్రామ పంచాయతీ స్థాయిలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించవలసి ఉందన్నారు. ఇందులో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటిపారుదల శాఖ డిఈ రుక్మేంద్రరావు, పంచాయతీరాజ్ జేఈ బాలకిషోర్, గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ రాజు, పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి సూపర్వైజర్లు, కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

104 సిబ్బంది జీతాలు చెల్లించాలని డిప్యూటీ డియం&హెచ్ఓకు వినతి

విశాలాంధ్ర-చింతూరు : రంపచోడవరం, చింతూరు డివిజన్ 104 ఉద్యోగులు అరబిందో యాజమాన్యం నుండి రావలసిన జీతాలు బకాయిలను యన్‌డిఏ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకొని 104 (సిబ్బంది) ఉద్యోగులకు న్యాయం చేయాలని, డిప్యూటీ డియం& హెచ్ ఓ డాక్టర్ పులయ్యకు ఆరోగ్యశ్రీ డిసి డాక్టర్ డేవిడ్‌కు, 104 సిబ్బంది బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, కుటుంబాలను పోషించటం కోసం చాలాకష్టాలను ఎదుర్కోవలసి వస్తుందనివారు వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజా ధనము వృధాకాకుండా చూడాలని 2020 తదుపరి విధుల్లో చేరిన డ్రైవర్, డి.ఈ.ఓకు జి.ఓ 7 చేర్చాలన్నారు. అలాగే వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి.యఫ్ తిరిగి చెల్లించాలని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 104 డిఇఓలు పోశయ్య, కె రమేష్, మనోహర్, డ్రైవర్‌లు కోట్ల పవన్ కుమార్, శ్రీనివాస్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

మృతిచెందిన రత్నకుమార్‌కు అధిక మొత్తంలో ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

- ఉపాధ్యాయులకు జరుగుతున్న రెసిడెన్షియల్ శిక్షణ తరగతులను రద్దు చేయాలి
- ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పువ్వల ధనంజయరావు

విశాలాంధ్ర-బెలగాం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా అప్పుల కోసం వెంపర్లాడి వారు పెట్టిన షరతులకు ఒప్పుకొని వారి మెప్పుకోసం చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రంలో ప్రధానోపాధ్యాయుల లీడర్షిప్ ప్రోగ్రాం మరియు ఎఫ్ఎల్ఎన్ శిక్షణలు జరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పువ్వల ధనుంజయరావు, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి. ధనుంజయ నాయుడు, పి. కూర్మి నాయుడు లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధానోపాధ్యాయులకు లీడర్షిప్ ప్రోగ్రాం మీద కృష్ణాజిల్లా, ఆగిరిపల్లి హీల్ విద్యాసంస్థల నందు ప్రస్తుత స్పెల్ శిక్షణ జరుగుతొందని, ఈ శిక్షణకు రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల నుండి ప్రధానోపాధ్యాయులను బలవంతంగా రప్పించి రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ ఇస్తున్నారని, ఈ శిక్షణలో సౌకర్యాలు కూడా అంతంత మాత్రమే ఉన్నాయని ఆరోపించారు. ప్రధానోపాధ్యాయులలో ఎక్కువ శాతం పదవీ విరమణకి దగ్గర్లోనే ఉంటారని, వీరి తాలూకా ఆరోగ్య విషయాలను దృష్టిలో పెట్టుకోకుండా, కనీసం ప్రథమ చికిత్స అందించే అంశాలను కూడా పట్టించుకోకుండా శిక్షణ ఇవ్వడం వలన ఈరోజు పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం ఉనుమర్రు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు టి.వి రత్నకుమార్ శిక్షణ కేంద్రంలో మరణించడం చాలా బాధాకరమని, వారికి ఫెడరేషన్ పక్షాన సంతాపాన్ని తెలియ జేస్తున్నామన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని 9 కేంద్రాలలో ఎఫ్ఎల్ఎన్ పేరుతో ఒకటి, రెండు తరగతులు బోధిస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయు లకు ఆరు రోజులు పాటు శిక్షణ ఇస్తున్నారని, వీటిని శిక్షణ అనేకంటే శిక్షలా భావించాల్సి ఉంటుందని, ఎందుకంటే ఆరు రోజులు ఇంటికి చేరకుండా సుదూర ప్రాంతంలో శిక్షణ ఇస్తున్నారని, ఈ రెండు రకాల శిక్షణలను పాఠశాలలకు దగ్గరలో నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహించమని అన్ని ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీలు ప్రభుత్వానికి, అధికారులకు అనేక దఫాలుగా విన్నవించినప్పటికీ వీటిని పెడచెవిన పెట్టిన అధికారులు, ప్రభుత్వం వారు అనుకున్నదే చేశారన్నారు. ఈ రోజు జరిగిన మరణానికి కూడా వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని, రత్న కుమార్ కుటుంబానికి అధిక మొత్తంలో ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, తక్షణమే అన్ని రకాల శిక్షణను రద్దు చేయాలని, శిక్షణల కోసం ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

ఇండియన్ గ్యాస్ ఈకేవైసీ సద్వినియోగపర్చుకోండి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: అల్లూరి సీతారామరాజు సబ్ కలెక్టర్-ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయ నందు జిసిసి ఎర్రంపేట వారిచే ఇచ్చినటువంటి ఇండియన్ గ్యాస్ లబ్దిదారులకు ఈ కేవైసీ చేయబడునని, మండల ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని తహసిల్దార్ వై.సరస్వతి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు కార్యాచరణ

విశాలాంధ్ర-వీరఘట్టం : మండల కంప్యూటర్ సెంటర్ వీరఘట్టం నందు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము కార్యక్రమంపై బుధవారం, వెలుగు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో చేపట్టవలసిన పనులను పూర్తి చేయడము, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు నిర్మాణాలను పూర్తి చేయడంపై వీటితోపాటు గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనపై సమావేశంలో చర్చించడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి వెంకటరమణ, అదనపు ప్రోగ్రాం అధికారి సత్యం నాయుడు, ఇంజనీరింగ్ అధికారి క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

8న అసంఘటిత కార్మికులకు స్పెషల్ డ్రైవ్

రెండవ అదనపు జిల్లా జడ్జి దామోదరరావు

విశాలాంధ్ర-బెలగాం : గరుగుబిల్లి మండలం గొట్టివలసలో ఈ నెల 8వ తేదీన ఉదయం 10.00 గంల నుంచి అసంఘటిత కార్మికుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రెండవ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ ఎస్.దామోదరరావు తెలిపారు. ఈమేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన జారీచేశారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ప్రత్యేక న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో అసంఘటిత కార్మికులు, గిరిజనుల హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కావున ఈకార్యక్రమానికి గ్రామ ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

స్ట్రక్చర్ వాల్యూ పడలేదని దళితుల ఆందోళన

విశాలాంధ్ర-కూనవరం : ఏ చిన్నపాటి వరద ఉప్పొంగినా మొట్టమొదట ముంపుకి గురయ్యే దళితవాడ ఉదయ్ భాస్కర్ కాలనీ నిర్వాసితులకు పోలవరం పరిహారం స్ట్రక్చర్ వేల్యూకు సంబంధించిన సర్వేలో ఇళ్ల విలువ నమోదు చేయబడలేదు. దీంతో సుమారు 140 కుటుంబాల దళితులు చింతూరులోని ఐటీడీఏకి వెళ్లి సబ్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. గ్రామంలో ఇంకా అదనంగా కొన్ని కుటుంబాలకు స్ట్రక్చర్ వేల్యూ ఇవ్వాల్సి ఉంది. వారంతా పోలవరం పరిహారం పై ఆందోళనగా ఉన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లగా సబ్ కలెక్టర్ తానే స్వయంగా కాలనీని సందర్శించి సాంకేతికంగా పొరపాటు ఎక్కడ జరిగిందో దాన్ని సరిచేపించి అందరికీ పరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. రెక్కాడితే గాని డొక్కాడని బీదకుటుంబాలు కూలి పనులు మానుకొని కార్యాలయాల చుట్టూ తిరగడం తమ వల్ల కాదని బాధితులు వాపోతున్నారు. వీలైనంత త్వరగా అందరితో పాటే తమకు కూడా స్ట్రక్చర్ వేల్యూ ఇచ్చి పరిహారం పడేలా చూడాలని కోరారు.

జీవో నెంబర్ 3,1/70 చట్టం, పీసా కమిటీల చట్టబద్ధతకై పోరాటం

సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బోనంగి చిన్నయ్య పడాల్

విశాలాంధ్ర-జీకే వీధి : మన్యంలోని జీవో నెంబర్ 3, 1/70చట్టం, పిసా కమిటీల చట్టబద్ధతకై ప్రభుత్వాల మీద పోరాటానికి గిరిజనులు సంసిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోనంగి చిన్నయ్యపడాల్ పిలుపునిచ్చారు. బుధవారం జీ.కే వీధి మండలం పార్టీ ఏడవ మండల మహాసభ సిరిబాల పంచాయితీ మునగరపల్లి గ్రామంలో చంటిబాబు, సత్యనారాయణ అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో నూరు శాతం ఉద్యోగాలు గిరిజలకి ఇవ్వాలన్న ఏకైక చట్టం, జీవో-3 అని, అటువంటి చట్టాన్ని రద్దుచేసి గిరిజన ప్రాంతంలో గిరిజనులకే ఉద్యోగం లేకుండా ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయని మండిపడ్డారు. ఇటీవల గిరిజన ప్రాంతంలోనిర్వహించిన ఉద్యోగుల్లో ఏకలవ్య పాఠశాలలో మేఘాలయ, మధ్యప్రదేశ్,హర్యానా రాష్ట్రాల నుంచిగిరిజన ప్రాంతంలో టీచర్లుగా నియమితులయ్యారని గుర్తు చేశారు. కేజీబీవీ, ఐసిడిఎస్‌లలో ఉద్యోగంలో గిరిజనులకు ఏమీ లేదని అన్నారు.రేపు తీయబోయే డీఎస్సీలో గిరిజలకు ఎన్ని పోస్టులు ఇస్తారో స్పష్టతలేదని,గిరిజన స్పెషల్ డీఎస్సీ ద్వారానే న్యాయం జరుగుతుందని అన్నారు.ఏజెన్సీలో 1/70 గిరిజనుల భూ ఆక్రమణ చట్టం పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. ప్రధాన మండల కేంద్రాలలో అక్రమ కట్టడాలు కడుతున్న చట్టాలు కాపాడవలసిన అధికారులు వారికి చుట్టాలుగా మారిపోయారని ఆరోపించారు. గిరిజన ప్రాంతంలో పీసా గ్రామ సభలకు ఉన్న అధికారం పూర్తిగా దుర్వినియోగం చేశారని అన్నారు. ఏజెన్సీలో అక్రమంగా మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నా యని చింతపల్లి మండలం తెరపల్లి గ్రానైట్ క్వారీ,ఇప్పుడు జీ.కే మండలం, రంపుల పంచాయతీలోని చాపరాతిపాలెం ఎర్రమట్టి క్వారీకి ముహూర్తం జరిగిందని, హైడ్రో పవర్ ప్రాజెక్టులు లాంటివి, పీసా గ్రామ సభలకు ఉల్లంఘించే తీర్మానాలు చేశారని అన్నారు, ఈ సమస్యలు పరిష్కారానికై ప్రభుత్వంపై పోరాటానికి గిరిజనులకు సంసిద్ధం చేయాలని సిపిఎం పార్టీ పిలుపునిచ్చినట్టు చెప్పారు. ఈ సందర్భంగా సిపిఎం జెండా పతాక ఆవిష్కరణ సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిబాబు ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం అఖిలభారత కార్యదర్శి, సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా సభ్యులందరూ చర్చించారు. అనంతరం మహాసభ సిపిఎం మండల కార్యదర్శిని ఎన్నుకున్నారు. మూడవసారిగా తిరిగి మండల కార్యదర్శిగా అంపురంగి బుజ్జిబాబును ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా జి.సత్యనారాయణ, చంటిబాబు, బాలయ్య, కోటేశ్వరరావు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్టిబాబు, కేశవ, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన : ఎస్ఐ అమ్మనారావు

విశాలాంధ్ర-సీతంపేట : మండలం కుడ్డపల్లి జంక్షన్ వద్ద బుధవారం సబ్ ఇన్స్పెక్టర్ అమ్మన రావ్ ఆధ్వర్యంలో పోలీసు బృందం సైబర్ నేరాలు, డ్రగ్ నియంత్రణపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మోసాలకు గురి కావద్దని తెలిపారు. అదే విధంగా మన్యం ప్రాంతంలో ప్రజలంతా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, తగాదాలకు దూరంగా ఉండాలని, నాటుసార తయారీ, అమ్మకాలు వంటివి చేయకూడదని తెలిపారు. వాహనాలు నడిపేవారు హెల్మెట్లు, సీట్ బెల్ట్ ధరించి రోడ్డు భద్రత పాటించాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు గురికావద్దని అవగాహన కల్పించారు.

మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్‌కు నిరసనగా వీవోఏలు ర్యాలీ

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : వివోఏల మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్ను రద్దు చేయాలని కోరుతూ బుధవారం దుంబ్రిగుడలో ర్యాలీని నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పోతురాజు మాట్లాడారు. డ్వాక్రా సంఘాల బలోపేతంపాటు ప్రభుత్వానికి వారధులగా చాలిచాలని వేతనాలతో పని చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం. మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్ జారీ చేసి విధుల నుంచి తొలగించదానికి పూనుకోవడం విచారకరమన్నారు. ఇప్పటికే ఆరు నెలలుగా వేతనాలు లేక వారి కుటుంబ పోషణ కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వివోఏ కాల పరిమితి సర్క్యులర్ను రద్దు చేసి, ఉద్యోగ భద్రత కల్పించి, బకాయి వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మూడేళ్ల కాలపరిమితి సర్కులర్ కు నిరసనగా మూడు రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం వెలుగు ఎ పీఎం శ్రీరాములు కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, దేవి, జమున తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : ఈనెల 10వ తేదీన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్ర కార్మికుల సదస్సును విజయవంతం చేయాలని బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ ఆధ్వర్యంలో పార్వతీపురం మున్సిపల్ కార్యాలయం వద్ద ఇంజనీరింగ్ కార్మికులతో నిరసన తెలుపుతూ రాష్ట్ర సదస్సును కరపత్రములు విడుదల చేసారు. ఈ సందర్భంగా గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ 2018 సంవత్సరానికి ముందు పారిశుద్ధ్య కార్మికులతో సమానంగా ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు చెల్లించారని అక్కడి నుండి పారిశుధ్య కార్మికుల కంటే ఇంజనీరింగ్ కార్మికులకు తక్కువ జీతాలు చెల్లిస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం 2022.వ. సంవత్సరంలో కేవలం 3000 నుండి 4,500 మాత్రమే పెంచి 15 వేల రూపాయలు మాత్రమే పార్వతీపురం మునిసిపాలిటీలో చెల్లిస్తున్నారని, ప్రధానంగా సంక్షేమ పథకములలో సామాజిక భద్రత పింఛన్లు రద్దు చేసారన్నారు. నిత్యావసర ధరులు 400 రెట్లు పెరిగాయని వాస్తవానికి ఇంజనీరింగ్ విభాగంలో పంప్ ఆపరేటర్స్ బోర్ మెకానిక్స్ డ్రైవర్స్ ఫిట్టర్స్ మెకానిక్ వెల్డర్స్ పెయింటర్స్ ప్లంబర్ పంచరింగ్ తదితర కేటగిరి కార్మికులకు జీవో నెంబర్ 11.ప్రకారం స్కిల్డ్ కార్మికులు వీరికి జీవో నెంబర్ ఏడు ప్రకారం 21 500 రూపాయలు చెల్లించాలని, హెల్పర్లకు సెమీస్కిల్ జీతం 18500 చెల్లించాలని, ఇవేవీ అమలు కావడం లేదనిఅలాగే టౌన్ ప్లానింగ్‌లో కంప్యూటర్ ఆపరేటర్స్ వెటర్నరీ కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈనేపథ్యంలో ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి నవంబర్ 10వతేదీన విజయవాడలో ఎంబి విజ్ఞానకేంద్రం రాఘవయ్య పార్కు సమీపంలో జరుగుతున్న రాష్ట్ర సదస్సులో ఇంజనీరింగ్ కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఏ.తాతబాబు, ఎం.రమేష్, ఎస్.మధుసూదనరావు, పి.రమేష్, బి.ఉమా, పి.వాసుదేవరావు, ఎం.కృష్ణ, ఎం.రమేష్, ఏ.శంకరరావు, కే. నాగరాజు, బి.రమేష్ పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేటట్టు చూడాలి : ఎంపీడీవో శ్రీనివాస్

విశాలాంధ్ర-మారేడుమిల్లి : త్వరలో జరగబోవు శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలని ఎంపీడీవో తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ బుధవారం పత్రికా ముఖంగా తెలిపారు. కలెక్టర్ ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మండలంలో మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ కఠినంగా అమలుచేయాలని, అధికారులకు ఆదేశాలు జారీ చేయడమైనది. నిష్పక్షపాతంగా ఎన్నికల జరపాలంటే గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల వ్యక్తులు ఎన్నికల కోడ్‌ని గౌరవించి మండలంలో ఎలక్షన్ కోడ్ అమలుకు సహకరించాలని ఎంపీడీవో కోరారు. సున్నంపాడు పంచాయతీని సందర్శించిన ఎంపీడీవో సిబ్బందికి పలు సూచనలు చేశారు.

నీటి బొట్టు పొదుపుతోనే భవిష్యత్తు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : నీటిబొట్టు పొదుపుతోనే భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక ఎంపీపీ బాక.ఈశ్వరి, జడ్పిటిసి సభ్యురాలు చటారి జానకమ్మలు చెప్పారు. మండల కేంద్రంలోనీ కేజీబీవి పాఠశాల ఆవరణలో జలసంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞను చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనంతోపాటు నీటి సంరక్షణకు తోడ్పాటు నివ్వాలన్నారు. నీటి వనరుల సంరక్షణకు కలిసి కట్టుగా బాధ్యతగా తీసుకోవాలన్నారు. వృథా నీటి అడ్డుకట్టతో సురక్షిత తాగునీటితోపాటు వ్యవసాయ అభివృద్ధికి దోహదపడుతుందని వారన్నారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్, స్థానిక సర్పంచ్ వి.వెంకటరావు, మండల విద్యాశాఖ అధికారి ఎస్.సుందర్రావు, పంచాయతీ కార్యదర్శులు, ఎనర్జీ ఎస్ ఏపీవో సూరిబాబు కేజీబీవీ ప్రిన్సిపాల్ కే.భవాని పోతంగి పంచాయితీ ఫీల్డ్ అసిస్టెంట్లు శాంత కుమారి, దాలిమ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగి నిబంధనలకు లోబడే పనిచేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : ప్రతి ఉద్యోగి తన పరిధిలోని నిబంధనలకు లోబడి పనిచేసిననాడే ఆ ఉద్యోగికి తగిన గుర్తింపు లభిస్తుందని మున్సిపల్ ఛైర్పర్సన్ బోను గౌరీశ్వరి అన్నారు. మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్ళిపోతున్న కోన శ్రీనివాస్‌కు, డి.ఈ.కిరణ్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ ఆనంద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పసుపు రెడ్డి నారాయణరావు, సీనియర్, జూనియర్ సహాయకులు కు పదవీ విరమణ పొందిన సరోజనమ్మకు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ నేను ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల సందర్భంగా మార్చి 12వ తేదీన బదిలీపై ఇక్కడకు రావడం జరిగిందని సుమారు ఆరు నెలల కాలం కమిషనర్‌గా విధులు నిర్వహించడం జరిగిందని కొంతమేర మున్సిపాలిటీలో నావంతుగా అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. నేను పనిచేసిన ఆరు నెలల కాలంలో నాకు సహకరించిన ఇంజనీరింగ్, ప్రణాళిక, రెవెన్యూ, పరిపాలన, పారిశుధ్య విభాగ అధికారులకు,సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా అన్నివిధాలా నా విధులకు సహకరించిన ఉన్నతాధికారులకు, స్థానిక శాసనసభ్యులకు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు పాలకవర్గ సభ్యులకు, పట్టణ ప్రజలకు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు మీడియా మిత్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇంతవరకు నావిధులకు సహకరించిన మున్సిపల్ విభాగ అధికారులు అదే రీతిలో నా తర్వాత వచ్చిన మున్సిపల్ కమిషనర్‌కు కూడా సహకరించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అనంతరం మున్సిపల్ అధికారులు కమిషనర్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎఫ్ఎస్ కమిషనర్ శ్రీనివాసరాజు, మేనేజర్ జి.లక్ష్మి, అసిస్టెంట్ ఇంజనీర్లు జి.ఆనంద్, సన్యాసిరావు రెవెన్యూ అధికారి డి.రూబెన్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ అశోక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బి.ఈశ్వరరావు జి వినోద్‌కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎంవిపి రాజు, సురేష్‌కుమార్ శ్యామల పుష్పలత పద్మావతి, సైలజ, త్రినాథ్, హేమంత్, అనంత్‌మహేష్, కుమార్‌తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా వినియోగదారుల సంఘం సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర-బెలగాం : జిల్లా వినియోగదారుల సంఘం సమావేశం బుధవారం నిర్వహించారు. అనంతరం వినియోగదారుల సంఘం విజిలెన్సు కమిటీ సభ్యులు, ఆహార భద్రతా అధికారి రామయ్యతో కలసి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల శ్రీరామ స్వీట్ షాపు, పాత బస్టాండ్ దగ్గర గల స్వీటు షాపులు, బైపాస్ రోడ్డు నందు గల సితార రెస్టారెంటు, రిలాక్స్ రెస్టారెంటు మరియు సితార టిఫిన్ హెూటల్ సోదాలు నిర్వహించి వారి లైసెన్సులు తనిఖీలు చేసి, బయట ఉన్న అన్నం ఆహార పదార్థాలపై రక్షణను వివరించారు. పాత బస్టాండ్ లోని సాయి బాలాజీ స్వీట్ షాపు మురికి కూపంలా ఉందని ఇకముందు ఇలా వుంటే కేసు ఫైల్ చేస్తామని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ హెచ్చరించారు. రిలాక్స్ బార్ లో క్రితం రోజు ఉన్న ఆహర పదార్థాలను బయట పారవేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆహార భద్రత అధికారి రామయ్యతో పాటు విజిలెన్స్ కమిటీ సభ్యులు ఎం. లక్ష్మణరావు, పెంటపాటి సూర్యారావు, ఎం. ఈశ్వరరావు, జిల్లా వినియోగదారుల హక్కుల రక్షణ కమిటీ జనరల్ సెక్రెటరీ మన్యం రామకృష్ణ, సభ్యులు ఎం. ఈశ్వరరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
గురువారం 7, నవంబరు 2024

గంగమ్మ తల్లి గర్భగుడి నిర్మాణ శంకుస్థాపన

విశాలాంధ్ర-ముంచంగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోగల సుజనకోట గ్రామంలో అతి పురాతనంగా వెలసిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి దేవాలయ గర్భగుడి నిర్మాణ శంకుస్థాపన కొరకు ముంచింగిపుట్టు మండల కేంద్రంలో ఇంటింటా తిరిగి మరి రాజకీయ నాయకులకు ఉద్యోగస్తులకు ఆహ్వానం పత్రిక అందిస్తున్న గ్రామ ఉద్యోగులు, గ్రామస్తులు మాట్లాడుతూ శుక్రవారం ఉదయం ఏడు గంటల నుండి ఎనిమిది గంటలకు శంకుస్థాపన కార్యక్రమం దైవజ్ఞులతో ముహూర్తం నిర్ణయించారు కావున కార్యక్రమాన్ని మండల భక్తులందరూ విచ్చేసి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరిస్తారని వారు కోరారు కార్యక్రమంలో గ్రామ ఉద్యోగస్తులు గ్రామస్తులు నీలకంఠం ధర్మారావు వరుణ్ బాబు శంకర్రావు సదానందం ప్రభాకర్ రావు మోహన్ గ్రామస్తులు కోరారు.

నీటి వనరుల సంరక్షణపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-అనంతగిరి : కేంద్ర జల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు నీటి వనరుల సంరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుధవారం నాడు మండల కేంద్రంలో జల ఉత్సవ్ నీటి వనరుల సంరక్షణ అనే కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈనెల 6 నుంచి 20 తేది వరకు ప్రతి ఒక్కరికి నీటి వినియోగంపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో ఏవివి కుమార్ తెలిపారు. అడుగు అంటుతున్న నీటి వనరులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకునే బాధ్యత తీసుకోవాలని తెలిపారు భవిష్యత్తులో తీవ్రమైన నీటి కొరత ఏర్పడి భారీ నష్టం ఏర్పడుతుందని తెలిపారు. అందుకు భాను ప్రజలందరూ ఇంకుడు గుంతలు కర్రీ భూగర్భ జలాలను పరిమాణం పెరిగే విధంగా ప్రయత్నించాలని తెలిపారు ఎల్ ఉత్సవ ర్యాలీలో అనంతగిరి సర్పంచ్ సోమల రూతు ఆర్ డబ్ల్యు ఎస్ జేఈఈ గౌతమ్ వెలుగు ఏపిఎం భద్రం ఎన్ఆర్జిఎస్ ఏపీవో సన్యాసినాయుడు పంచాయతీ కార్యదర్శి సిహెచ్ దేవ సచివాలయ సిబ్బంది స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులు పాల్గొని అనంతగిరి ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమం చేపట్టారు.

పొలం పిలుస్తుంది నిర్వహణ

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు : మండల పరిధిలో గల జర్రెల పంచాయితీ బొడ్డ గొంది జర్జుల పంచాయతీ చిన్న తమ్మెంగుల దారెల పంచాయతీ దారెల గ్రామలలో ప్రభుత్వం చేపడుతున్న పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని నిర్వహించామని వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి పథకాలపై వ్యవసాయ మెలుకులపై వారు వివరించారు ముఖ్యంగా తక్కువ పెట్టుబడి తో అధిక లాబలపై వివరించారు ఏజెన్సీలో ముఖ్యమైన కాఫీ మిరియాలు సాగులో కొమ్మ కత్తిరింపు, ముదురు తోటల యాజమాన్యం వంటి అంశాలపై అవగాహన ఎరువులు వాడటంలో మెలుకువలు మరియు పోషక యాజమాన్యం, భూసార పరిర్షణ పురుగు మందులు వాడుట వలన కలిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యలు ప్రకృతి వ్యవసాయ విదానాలు ఆచరించి భూమి భౌతిక స్థితి గతులు మరియు రసాయన స్థితి గతులు కాపాడవలసిన విధానాలు పశు సంపద అభివృద్ధిలో పోషణ, టీకాల ఆవశ్యకత, నట్టల నివారణ, పశువుల బీమా పాలసీ ఆయా శాఖ అధికారులు వివరించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారిని సౌజన్య ఎంపీటీసీ మల్లిఖార్జున రావు ఉప సర్పంచ్ మధు బాబీ కిరణ సూర్య ప్రకాష్ చంద్రు బాబు కిముడు రఘురాం గ్రామాల రైతులు ప్రజలు పాల్గొన్నారు.

నిలిచిపోయిన విద్యుత్ సరఫరా.. ప్రజలు ఇబ్బందులు



విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరుతో పాటు ఐదు గ్రామాల్లో మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు సుమారు 13 గంటల విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రాష్ట్రానికి విద్యుత్ వెలుగులు అందించే సీలేరులోనే 13 గంటల పాటు అంధకారం నెలకొందంటే అతిశయోక్తి కాదు. 240 మెగావాట్ల సామర్థ్యం గల సీలేరు జలవిద్యుత్ కేంద్రంలో ఏడాది పొడవునా 365 రోజులు విద్యుత్ ఉత్పత్తిని సాధించడంలో తనకు తానే సాటి అని ఎంతో పేరుగాంచింది. అయితే మంగళవారం అర్ధరాత్రి 1 గంట సమయంలో సీలేరు గ్రామంతో పాటు సీలేరు చుట్టుపక్కల ఉన్న చింతపల్లి క్యాంపు, టీఆర్సీ, బూసుకొండ, చంద్రుపల్లి, లైకన్‌పుర్ గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జలవిద్యుత్ కేంద్రంలో ఎప్పుడైనా లైన్ ట్రిప్ అయినా వెంటనే విద్యుత్ సరఫరా నిలిచిపోయి వెంటనే మరో ఐదు నిమిషాల్లో లైన్ మార్చి విద్యుత్ సరఫరా పునరుద్దరిస్తారు. అయితే మంగళవారం అర్ధరాత్రి సీలేరుతో పాటు ఐదు గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసే 33 కేవీ ట్రాన్స్‌పార్మర్ నుంచి ఆయిల్ లీకేజీ, సీటీ వైడింగ్ కాలిపోయి సాంకేతిక లోపాలు తలెత్తి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో జెన్‌కో సిబ్బంది హుటాహుటిన జలవిద్యుత్ కేంద్రం వెనుక ఉన్న స్విచ్ యార్డుకు 33 కేవీ ట్రాన్స్‌పార్మర్‌ను పరిశీలించగా సీటీ కాలిపోయినట్లు గుర్తించారు. అయితే సీటీ మార్చడం అర్ధరాత్రి సమయంలో సాధ్యం కాకపోవడంతో బుధవారం ఉదయం నుంచి ఇంజనీర్లు దగ్గరుండి సిబ్బంది సిటీని మార్చి సాంకేతిక లోపాలను సరి చేసి మధ్యాహ్నం 2 గంటలకు విద్యుత్‌ను పునరుద్దరించారు.

ధూప, దీపనైవేద్యం పేరిట పదివేల రూపాయలు రావడంపట్ల అర్చకులు హర్షం

విశాలాంధ్ర-సీతానగరం : ఉమ్మడి ఎన్‌డిఎ ప్రభుత్వం ఎన్నికల హామీలో ప్రకటించిన విధముగా దేవాలయాల్లో ధూప, దీప నైవేద్యం కోసం అర్చకులకు 5వేల రూపాయల నుండి 10వేల రూపాయలకు పెంచడంపట్ల స్థానిక శ్రీవేణుగోపాలస్వామి, శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాల అర్చకులు పీసపాటి శ్రీనివాసచార్యులు హర్షం వ్యక్తంచేశారు. బుధవారంనాడు పెంచిన డబ్బులు తమఖాతాలో జమ కావడంపట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు. అర్చకులు దీన్ని ఎంతగానో స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. దీని ద్వారా చిన్నచిన్న ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలు పెట్టి ఆలయాలను కాపాడుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని గ్రామాల్లో కార్తీకమాసంలో దీపావళి తర్వాత వచ్చే నాగుల చవితిని మంగళవారం నాడు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో భాగంగా కుటుంబ సభ్యులందరూ కలిపికర్తిగా పురాతన ఆచారం ప్రకారం భక్తి కొలది గ్రామాలలో అందుబాటులోఉన్న పొలంలో ఉన్న పుట్టలు వద్దకు వెళ్లి తమతమ కుటుంబం సభ్యులతో పుట్టలో పాలు, గుడ్లు, ప్రసాదాలు పెట్టి నాగేంద్రునికి తమ శక్తి కొలది నైవేద్యాలు సమర్పించి మా యొక్క పూజలు గైకొని మాకు మా కుటుంబాలకు ఆయురారోగ్యాలు సమర్పించమని నాగదేవతను పూజించుకొని మొక్కులు తీర్చుకోవడం జరిగినది.పూజలు అనంతరం పుట్టవద్దనే ఒకరికి ఒకరు ప్రసాదాలు ఇచ్చుకొని బాణాసంచా పేల్చుకొని సంబరాల్లో మునిగి తేలిపోయారు. కసుమరుగవుతున్న పురాతన సాంప్రదాయాలు కొనసాగేలా చూడాలని గ్రామాల్లోని యువకులకు పెద్దలు కోరుతున్నారు.

రైతులు సంఘాలుగా ఏర్పడితే ఉత్పత్తులకు ఆశించిన ధర లభిస్తుంది

- రాయితీపై అందిస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోండి
- నాబార్డ్ డీడీఎం చక్రధర్

విశాలాంధ్ర-చింతపల్లి : మన్యంలో సేంద్రియ విధానంలో పండిస్తున్న వివిధ రకాల పంటలను గిరిజన రైతులంతా సంఘాలు (ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ)లుగా ఏర్పడినట్టయితే అటువంటి సంఘాలకు ఆర్థికంగా చేయూత అందించేందుకు నాబార్డ్ సిద్ధంగా ఉన్నామని నాబార్డు అల్లూరి జిల్లా అభివృద్ధి మేనేజరు(డీడీఎం) రావూరి చక్రధర్ అన్నారు. మండలం లోని సిరిపురం గ్రామానికి చెందిన లంబసింగి ఆర్గానిక్ ట్రైబల్ ప్రొడక్ట్స్, పార్మర్స్ ప్రొడ్యూస్ కంపెనీ (ఎఫ్ పీ ఓ)కు సంబంధించి వార్షిక సమావేశం బుధవారం నిర్వహించారు. ఎఫ్‌పీఓ డైరెక్టర్లు, సభ్యులతో ఏర్పాటైన ఈ సమావేశానికి నాబార్డు డీడీఎం చక్రధర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకులు, వ్యక్తిగతంగా రైతులకు పలు రకాల ప్రోత్సహకాలు అందించేవారన్నారు. కాలక్రమంలో రైతు సంఘాలు (ఎఫ్ పీ ఓ)లను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే తమ నాబార్డు ఇప్పటి వరకూ అల్లూరి జిల్లాలో 10 ఎఫ్ పీ ఓ లకు సుమారు రూ.4 కోట్ల వరకూ ఆర్థిక సాయాన్ని అందించామన్నారు జిల్లా వ్యాప్తంగా సుమారు 30 వరకూ ఎఫ్ పీ ఓలు ఉండగా అందులో పది సంఘాల వరకూ బాగా పనిచేస్తున్నాయన్నారు. లంబసింగి ఎఫ్ పీ ఓ వినూత్నంగా కాలానుగుణంగా మన్యంలో పండే పనస, అనాసపనస వంటి పండ్లతో వివిధ రకాల విలువ ఆధారిత నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి వాటిని ఎగుమతి చేస్తుందన్నారు. దీని వల్ల స్థానికంగా రైతులకు మద్దతు ధరతో పాటు పలువురికి ఉపాధి కల్పుతుందన్నారు. కేవలం కాలానుగుణంగా మన్యంలో పండే పనస, అనస పనస వంటి పండ్ల తో వివిధ రకాల విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి వాటిని ఎగుమతి చేస్తుందన్నారు. దీనివల్ల స్థానికంగా రైతులకు మద్దతు ధరతో పాటు పలువురికి ఉపాధి కలుగుతుందన్నారు. కేవలం మూడేళ్ల కాలంలో ఈ ఎఫ్ పీ ఓ రూ.1.42 కోట్ల టర్నోవర్ సాధించిందన్నారు. వచ్చే ఏడాది నాటికి రూ.2 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించడం జరిగిందని అన్నారు. నాబార్డు తరుపున అవసరమైన ప్రోత్సహం అందిస్తామన్నారు. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న (ఐఐఎంఆర్) భారతీయ చిరుధాన్యాల అభివృద్ధి సంస్థ గత నెలలో ప్రతిష్టాత్మక అవార్డును అందించిందని, లంబసింగి ఎఫ్పీవో ఆధ్వర్యంలో తయారు చేసిన సేంద్రియ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలతో పాటు దూర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నామని కిసాన్ నెస్ట్ సీఈఓ రాజేష్ తెలిపారు. ఎఫ్ పీ ఓ, కిసాన్ నెస్ట్ అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ తమ పరిశోధనా స్థానంలో ప్రయోగాత్మకంగా సాగుచేసిన వరి వంగడాలను రైతులు పరిశోధనా స్థానానికి వచ్చి పరిశీలించి అటువంటి రకాలను సాగు చేసేందుకు ముందుకు రావాలన్నారు. దానికి సంబంధించిన విత్తనాలను కూడా అందుబాటులో ఉంచడం జరిగిందని ఆయన వివరించారు. సుగంధ ద్రవ్యపంటలసాగు చేసే రైతులు సంఘాలుగా ఏర్పడితే వారికి సుగంధ ద్రవ్యబోర్డు ద్వారా అవసరమైన రాయితీలు కల్పిస్తామని సుగంధ ద్రవ్యబోర్డు పాడేరు క్షేత్ర అధికారి కల్యాణి వివరించారు. తక్కువ కాలవ్యవధిలో అధిక దిగుబడినిచ్చే మిరియాల మొక్కలను అభివృద్ధి పరచి వాటిని రైతులకు అందిస్తున్నామని, స్థానిక ఉద్యాన పరిశోధనా స్థానం శాస్త్రవేత్త చెట్టి బిందు తెలిపారు. ఈ సందర్భంగా లంబసింగి ఎఫ్ పి ఓ సంఘానికి ఆయన అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ పీ ఓ చైర్మన్ ఉల్లి సూకరాజు, డైరెక్టర్లు ఇందిర, సరోజ, శోభారాణి, కన్నబాబు, ఐఐఎంఆర్ ప్రతినిధి శ్రీనివాస్, పెద వరుడ మాజీ సర్పంచ్ బోయిన సత్యనారాయణ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-వీరఘట్టం : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,వండువ గ్రామము, వీరఘట్టము మండలము నందు బుధవారం పాలకొండ అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు మరియు కేంద్ర సిబ్బంది అగ్నిమాపక అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మంటలను నివారించే పద్ధతులు అయిన స్టార్వేషన్, బ్లాంకెటింగ్, కూలింగ్ గూర్చి వివరించారు. ప్రమాదములలో గాయపడిన లేదా స్పృహ కోల్పోయిన వారిని సురక్షిత ప్రదేశానికి తరలించే ఫైర్ మ్యాన్ లిఫ్ట్ పద్ధతి, ముందు వెనుక పద్ధతి నాలుగు చేతుల పద్ధతి లపై తర్ఫీదు ఇచ్చారు.పాలకొండ అగ్నిమాపక కేంద్రము ల్యాండ్ లైన్ నెంబర్ 08941 260111 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 101 లేదా 9553918425లో ద్వారా సమాచారం అందించిన ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు తగు చర్యలు తీసుకుంటామని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమములో కె సూర్యనారాయణ ప్రధానోపాధ్యాయులు, జి దేవలింగం జీవశాస్త్ర ఉపాధ్యాయులు, సిహెచ్ రాంబాబు హిందీ పండితులు, ఎ నాగేశ్వరరావు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీచర్ నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికకి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు

తహసిల్దార్

విశాలాంధ్ర-గంగవరం : తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల టీచర్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నవంబర్ 2024 నుండి 12.12.2024 వరకు మండలంలో అమలులో ఉంటుందని తహసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. గత అసెంబ్లీకి జరిగిన సాధారణ ఎన్నికలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కోసం అమలు చేసిన నియమ నిబంధనలు అన్నీ ఈ టీచర్ ఎంఎల్‌సి ఎన్నికకు కూడావర్తిస్తుందన్నారు. మండలంలో ఉన్న అందరూ ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు మరియు ప్రజలు అందరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పాటించి సహకరించవలసిందిగా ఆయన కోరారు.

ఉద్యోగులే ప్రభుత్వ భూములు కబ్జాలు

- దర్జాగా అక్రమంగా కట్టడాలు
- కొమ్ము కాస్తున్న రెవిన్యూ అధికారులు
- ఉద్యోగులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి జిల్లా కూత వేటు దూరంలో ఉన్న చింతల విధి గ్రామ పంచాయతీలో గల జాతీయ రహదారి 516 ఈ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వ ఉద్యోగులే దర్జాగా కబ్జాలు చేసి, జోరుగా అక్రమ కట్టడాలు చేస్తున్నారు. చింతల విధి గ్రామం అనుకుని జాతీయ రహదారి రావడంతో అక్కడ భూములకు విఫరితమైన డిమాండ్ ఏర్పాడింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ భూములపై ప్రభుత్వ ఉద్యోగులు కన్నేసి సుమారుగా 5 కోట్లు విలువైన ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జాలు చేశారు. ప్రభుత్వ విద్యాశాఖలో పని చేస్తున్న పలువురు ఉపాధ్యాయులు స్థానిక రెవిన్యూ అధికారులతో కుమ్మకై బహిరంగ మార్కెట్ విలువలో 5 కోట్లు రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాలు కబ్జాలు చేసి, భారీగా వ్యాపార సాముదాయాలను కట్టడాలు చేస్తున్నారు. ఇటీవల చింతల విధి అక్రమ కట్టడాలు, ప్రభుత్వ భూములు కబ్జాలపై మీ కోసం స్పందన కార్యక్రమంలో పిర్యాదు చేశారు. అలాగే దీనిపై పలు పత్రికలలో కదనలు వేలువడ్డాయి. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జరి చేయటంతో అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా చింతలవిది సందర్శించి, ప్రభుత్వ భూములు సర్వే చేయాలని స్థానిక రెవిన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.దీనిపై రంగంలో ప్రవేశించిన రెవిన్యూ సర్వేయర్లు సర్వే చేపట్టి సుమారుగా 28 మంది అక్రమ దారులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి, వ్యాపార సముదాయలు, షాపింగ్ కాంప్లెక్స్ భవనలు కట్టడాలు చేస్తున్నారని, కట్టడాలు చేస్తున్న భవసలు వద్ద ప్రభుత్వ భూములుగా గుర్తించి సర్వే మార్కులను వేశారు.28 మంది అక్రమ భూకబ్జాదారులకు రెవిన్యూ అధికారులు గుర్తించి ఫారం 7 నోటీసులు జారీ చేసి ఉన్నారు. అక్రమదారులకు ఫారం 7 నోటీసులు జారీ చేసిన 15 రోజులు వ్యవధిలో అక్రమదారులు రెవిన్యూ అధికారులకు సరైన ఆధారాలు పత్రాలు సమర్పించాల్సి ఉన్నప్పటికీ, అక్రమ దారులు పత్రాలు చూపించకుండా కాలయాపన చేస్తున్నారు. రెవిన్యూ అధికారులు ఫారం 7 నోటీసులు జారీ చేసిన 15 రోజులు గడువు పిదప ఫారం 6 నోటీసులు జారీ చేసి అక్రమంగా ప్రభుత్వ భూములలో కట్టిన వ్యాపార సముదాయలు, షాపింగ్ కాంప్లెక్స్ భవనలు కూల్చే వేత చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. ఫారం 6 నోటీసులు జారీ చేసి కూల్చేవేతకు చర్యలు చేపట్టాలి. చింతలవీధి జాతీయ రహదారికి ఇరువైపులులా ఉన్న ప్రభుత్వ భూములను ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గిరిజనేతరులు బినామీలుగా ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి, వ్యాపార సుముదాయాలను అక్రమంగా కట్టడాలు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెవిన్యూ అధికారులు కట్టడాలు చేసిన భవనలు వద్ద ప్రభుత్వ భూములుగా పక్కాగా గుర్తించి ల్యాండ్ మార్కు ను వేసి, ఫారం 7 నోటీసులు జారీ చేసియున్నారు. ఫారం 7 నోటీసులు జారీ చేసి రెవిన్యూ అధికారులు కాలయాపన చేస్తున్నారే తప్పా, ఫారం 6 నోటీసులు జారీ చేసి ప్రభుత్వ భూములలో అక్రమంగా కట్టాడాలు చేసిన వ్యాపార సముదాయాలు తొలగించే చర్యలకు ఉపక్రమించలేదు. అల్లూరి జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ స్పందించి ప్రభుత్వ భూములలో అక్రమంగా కట్టడాలు చేసిన 28 మంది అక్రమ దారులకు ఫారం 6 నోటీసులు జారిచేసి అక్రమంగా కట్టడాలు చేసిన వ్యాపార సముదయాలను తొలగించి, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని స్థానిక గిరిజనులు, గిరిజన ప్రజా సంఘాలు నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

కూటమి వాగ్దానాలు అమలు చేయాలి

విశాలాంధ్ర-సీతానగరం : కూటమి ప్రభుత్వం ప్రకటించిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ బుధవారం నాడు మండలంలోని చినబోగిలి గ్రామంలో సిపిఎం పార్టీ మండల మహాసభను నిర్వహించారు.నాలుగు రోడ్ల కూడలిలో పార్టీ జెండాను సీనియర్ నాయకులు బి అప్పారావు ఆవిష్కరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ ఎన్డీఏ గవర్నమెంట్ అధికారులకు వచ్చిన తర్వాత మతోన్మాద శక్తులు పెరిగిపోయావన్నారు, ప్రజా వ్యతిరేక విధానాలు ఫలితంగా పేద ప్రజలకు జీవన పరిస్థితులు దారుణంగా ఉన్నాయన్నారు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం,విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం చేయడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందన్నారు. ఈనెల 8నుంచి 14వరకు ధరలు పెంపుదలపై ఇంటింట ఇంటింటి ప్రచారంచేసి 15న మండల ఆఫీసుల వద్ద ప్రజలను కూడగట్టి ఉద్యమాలు నిర్వహించాలన్నారు. జిల్లా మహాసభలు డిసెంబర్ 10,11 తేదీలలో కురుపాంలో జరుగుతాయని తెలిపారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మన్మధరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు జి వెంకటరమణ, కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మునాయుడు, మండల కమిటీ సభ్యులు రెడ్డి రమణమూర్తి, రాము, రామలక్ష్మి, అప్పారావు, కృష్ణ, నారాయణస్వామి, రామారావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సిపిఎం పార్టీ నూతన మండల కమిటీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీతానగరం పార్టీ మండల కమిటీ కమిటీ కార్యదర్శిగా రెడ్డి ఈశ్వరరావు, మండల కమిటీ సభ్యులుగా రెడ్డి లక్ష్మంనాయుడు,గవర వెంకటరమణ, నారాయణరావు, రెడ్డిరమణమూర్తి, సిహెచ్ కృష్ణారావు, మిరియాల నాగరాజు, వెన్నెల రామలక్ష్మి, గంటజ్యోతి, ఆర్.రాములను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.